క్లుప్తంగా

కష్టపడిన వారికి వైఎస్సార్‌సీపీలో గుర్తింపు


సంకు నాగ

నిడమర్రు: టీడీపీ కండువాతో 2014 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం కష్టపడినా ఐదేళ్లలో పార్టీలో కనీస గుర్తింపు లేకపోవడంతోపాటు విసిగిపోయి, తన వర్గంతో 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీలోకి చేరానని బువ్వనపల్లికి చెందిన సంకు నాగేషు అన్నారు. సేవలు గుర్తించి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా అవకాశం కల్పించారని, వైఎస్సార్‌సీపీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపునకు వస్తుందనడానికి ఇదే నిదర్శనమని ఆయన అన్నారు. నాడు టీడీపీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు రూ.5వేలకు కూడా కక్కుర్తి పడిన సందర్భాలున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నిడమర్రు వైఎస్సార్‌సీపీ ఎంపీపీ అభ్యర్థి ఓటమి చెందడంతో ఆ పదవి కోసం మరో ఎంపీటీసీ సభ్యుడు రూ.50 లక్షలు ఇచ్చేందుకు సిద్ధపడితే నష్టపోయిన ఎంపీపీ అభ్యర్థికి ఆ రూ.50 లక్షలు వెళ్లి ఇవ్వమని వాసుబాబు ఆయనతో అన్నారని ఇది ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని నాగేషు తెలిపారు. మంచితానికి, నిజాయతీకే పట్టం కట్టేందుకు ఉంగుటూరు ఓటర్లంతా సిద్ధంగా ఉన్నారని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేసిన పుప్పాల వాసుబాబు విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

2,431 మంది ఓటు హక్కు వినియోగం

దెందులూరు: దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ గురువారం 75 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఆర్‌ఆర్ మహిళా కళాశాలలో 75 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, నాలుగు రోజులుగా 2,431 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని దెందులూరు ఆర్వో, జేసీ బీ లావణ్యవేణి అన్నారు.

1,704మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,704 ఓట్లు పోస్టల్ ఓట్లు పోల్ అయ్యాయని ఆర్వో ఎస్కే ఖాజావలి తెలిపారు. గురువారం 44 ఓట్లు పోలయ్యాయని వివరించారు. 214 పోలింగు కేంద్రాలకు కావల్సిన ఎన్నికల సామగ్రి పంపిణీకి సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

దెందులూరు: కొత్తూరులో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఈవీఎం, వీవీప్యాడ్ మిషన్ల నమూనాలతో ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ మాజీ చైర్మన్ డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఐటీ విభాగం జిల్లా చైర్మన్ గూడపాటి పవన్‌కుమార్, ఎంపీటీసీ సున్నా నరేష్, పార్టీ మండల అధ్యక్షులు తలారి రామకృష్ణ, బత్రాజు సత్యనారాయణ, బుద్దా అర్జున, నాయకులు డీవీఆర్‌కే చౌదరి, సురేష్, బీశెట్టి నూకరాజు, కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా సెయింట్ జోసెఫ్ కళాశాల దినోత్సవం


దంత కళాశాల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఏలూరు, ఖమ్మం పీఠాధిపతులు

పెదవేగి : సెయింట్ జోసెఫ్ దంత కళాశాల గురువారం కాలేజీ డే ఘనంగా నిర్వహించారు. గురువారం పెదవేగి మండల దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ సగిలి ప్రకాష్ పాల్గొనగా, ఏలూరు పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 2023–24 సంవత్సరపు కళాశాల రిపోర్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ స్లీవరాజు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిని వివరించి అధ్యాపకులు, కరస్పాండెంట్, ప్రిన్సిపల్‌ని అభినందించారు. క్రీడల్లో, చదువులో ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ ఫాదర్ పి జాకబ్, ఏలూరు పీఠం వికార్ జనరల్ ఫాదర్ పి బాల, ట్రస్ట్ మెంబర్లు, ఫాదర్లు, మైకేల్, ఇమ్మానియేల్, రాజు ఏలూరు పీఠంలోని ఫాదర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ డాక్టర్ అరుణ్ పాల్గొన్నారు.

చిన్నారులకు చిత్రలేఖన పోటీలు

భీమడోలు: గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన నిలయాలని పలువురు వక్తలు అన్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో గురువారం వేసవి శిక్షణ తరగతులు కొనసాగాయి. భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలబాలికలు పాల్గొన్నారు. చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకులు డీఎస్‌వీ అమర్‌నాథ్, జి.నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా సాయం పెంపుపై హర్షాతిరేకాలు

- మేనిఫెస్టోలో రూ.16 వేలకు పెంపునకు హామీ
- మూడు దఫాల్లో చెల్లింపు
- ఏలూరు రూరల్ మండలంలో 1,503 మంది రైతులు
- వారికి ఐదేళ్లలో రూ.12.24 కోట్ల లబ్ధి
- రానున్న ఐదేళ్లలో ఒక్కొక్క రైతుకు రూ.80 వేల లబ్ధి


మల్కాపురంలో వరి పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

ఏలూరు రూరల్: వైఎస్సార్ సీపీ ఎన్నికల మేనిఫెస్టో రైతులను ఉబ్బితబ్బిబ్బు చేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా పథకంలో ఒక్కొక్క రైతుకు ఏడాదికి రూ.16వేలు అందిస్తానని హామీ ఇవ్వడంతో సాగుదారులు సంబరాల్లో మునిగిపోయారు. వైఎస్సార్ సీపీ పాలనలో వ్యవసాయ రంగానికి తిరుగు ఉండదని భావిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కష్టాలు, కడగళ్లతో వ్యవసాయం కన్నీటి పాలైందని రైతులు గుర్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏడాదికి రూ.13,500 చొప్పున ఐదేళ్ల పాటు రూ.67,500 చెల్లించి కష్టాల నుంచి గట్టెక్కించారని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు 2024 ఎన్నికల హామీలో భాగంగా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో మరోసారి రూ.2,500 అదనంగా పెంచి వ్యవసాయాన్ని లాభాల బాట పట్టించేందుకు కృషి చేస్తున్నారని రైతులు కొనియాడారు. వాస్తవానికి 2019 ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకం కింద ప్రకటించిన మొత్తం రూ.12,500 మాత్రమే. రైతన్నల సమస్యలను గుర్తించి అదనంగా మరో రూ.1000 జత చేసి మొత్తం ఏడాదికి రూ.13,500 అందించి కర్షకుల మన్ననలు అందుకున్నారు.

ఒక్కొక్క రైతుకు రూ.80 వేలు లబ్ధి

ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. 2019 నుంచి 2023వరకూ ఐదేళ్లలో రూ.67,500 అందుకున్న రైతులు, ఇప్పుడు రూ.80 వేలు అందుకోనున్నారు. ఏలూరు రూరల్ మండలంలో 1,503 మంది సాగుదారులు ఉన్నారు. వీరంతా ఐదేళ్లగా వైఎస్సార్ రైతు భరోసాలో రూ.6,14,42,450 అందుకున్నారు. ఇప్పుడు ఈ మొత్తం రెట్టింపు కావడంతో రూ.12.24 కోట్లకు చేరనుంది. రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తే ఐదేళ్లలో 52 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు ప్రభుత్వం అందజేసింది. ఇప్పుడు ఈ మొత్తం సుమారు రూ.41 వేల కోట్లకు చేరనుంది.

నమ్మకం రెట్టింపు అయ్యింది

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల రైతులకు వ్యవసాయంపై నమ్మకం పెరిగింది. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయం రైతులకు నరకప్రాయమమైంది. సాగు పెట్టుబడి కోసం రైతులు అప్పు చేయాల్సి దుస్థితి ఉండేది. గ్రామాలు, పట్టణాల్లో పెత్తందార్లు చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారు. చేతిలో డబ్బు చేరే వరకూ వ్యవసాయం చేస్తామనే ధైర్యం ఉండేది కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో పరిస్థితి పూర్తిగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రమం తప్పకుండా సాగు సమయానికే రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఫలితంగా ఐదేళ్ల క్రితం వరకూ రైతులను కన్నీళ్ల పాలు చేసిన వ్యవసాయం, నేడు సంతోషాన్నిస్తోంది.

ఆర్‌బీకే కేంద్రాల ద్వారా చేయూత

ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ సేవా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. ఏలూరు నగర కార్పొరేషన్ విలీన గ్రామాలతో పాటు రూరల్ గ్రామాల్లో 29 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. విత్తనాలు, ఎరువులతో పాటు పంట అమ్మకం సైతం కేంద్రాల ద్వారానే కొనసాగుతున్నాయి. సాగులో యాంత్రీకరణ జోడిస్తూ రైతు సంఘాలకు సబ్సిడీపై యంత్ర పనిముట్లు అందించింది. గత ఐదేళ్లలో ఎనిమిది సంఘాలకు చెందిన 40 మంది రైతులకు సుమారు రూ.60 లక్షలు ఖరీదు చేసే 8 ట్రాక్టర్లు అందజేసింది. ఇందులో రైతులు రూ.24 లక్షలు సబ్సిడీ పొందం విశేషం.

రైతు భరోసా పథకంలో ఐదేళ్లుగా గ్రామాల వారీగా రైతులు పొందిన లబ్ధి

చాటపర్రు రూ.1,63,78,800, పైడిచింతపాడు రూ.10,57,500, ప్రత్తికోళ్లలంక రూ.7,13,000, కోటేశ్వరదుర్గాపురం రూ.11,0,2000, కోమటిలంక రూ.70,500, శ్రీపర్రు రూ.22,51,000, పెదయాగనమిల్లి రూ.61,000, గుడివాకలంక రూ.12,96300, జాలిపూడి రూ.1,37,96,850, మల్కాపురం రూ.1,05,47,400, మాదేపల్లి రూ.1,41,68,100.

ధైర్యాన్ని ఇచ్చింది



వైఎస్సార్ రైతు భరోసా పథకం లబ్ధి మరో రూ. 2,500 పెంచడం సంతోషంగా ఉంది. ఇది వ్యవసాయానికి మరింత మేలు చేస్తుంది. ఇప్పటి వరకూ ఏడాదికి రూ. 13,500 అందుకున్నాం. ఇప్పుడు రూ.2,500 పెరిగింది. మొత్తం రూ. 16,000 అందుకుంటాం. పెరిగిన మొత్తంతో ఎరువులు, విత్తనాలు ఖర్చు మిగులుతుంది. ఇది రైతుకు మరింత మేలు చేస్తుంది. వైఎస్సార్ సీపీ వచ్చిన తర్వాత వ్యవసాయానికి ఎంతో మేలు జరిగింది.

– అంకం రామకృష్ణ, చొదిమెళ్ల, రైతు

జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి రైతు భరోసా ఐదేళ్లు అమలు చేస్తారు. ఈ పథకం రైతుల్లో ఎంతో ధైర్యం నింపింది. సాగు కోసం అప్పులు చేయాల్సిన పని లేకుండా చేసింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో బీడు భూములను సైతం రైతులు సాగు చేసి సిరులు పండించారు. ఈ ఘనత అంతా జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది.

– వేజెళ్ల గోపాలకృష్ణంరాజు, మొండికోడు, సర్పంచ్

సీఎంకు కృతజ్ఞతలు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆయన పాలనలో వ్యవసాయం లాభసాటి అయ్యింది. వ్యవసాయం చేయాలన్న ఆసక్తి రైతుల్లో పెరిగింది. వైఎస్ఆర్ రైతుభరోసా పథకం డబ్బుతో సాగుకు సరిపడా పెట్టుబడి సాయం అందిస్తున్నారు. మా సంఘాలనికి సబ్సిడీపై ట్రాక్టర్ అందించారు. ఆర్‌బీకే ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సైతం ప్రభుత్వమే ఇస్తుంది. గిట్టుబాటు ధర ప్రకటించి రైతులు నష్టపోకుండా కాపాడారు.

– తూతా నిరంజన్, మల్కాపురం, రైతు నాయకుడు

కొఠారు అబ్బయ్యచౌదరికి ఎంఆర్‌పీఎస్ మద్దతు


కలపర్రులో జగనన్న వెంటే మేమంటున్న దళిత సంఘ నాయకులు, ప్రజలు

దెందులూరు: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి దెందులూరు నియోజకవర్గంలో ఎంఆర్‌పీఎస్ శ్రేణులు గురువారం మద్దతు పలికారు. పెదవేగి మండలం అంకన్నగూడెం, కొప్పాక, పెదపాడు మండలం కొక్కిరపాడు, వేంపాడు, వట్లూరు, శౌరీపురం గ్రామాల్లో మాదిగలు కొఠారుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు ఫ్యాన్ గుర్తుపై వేసి విజయం అందిస్తామన్నారు. ఎంఆర్‌పీఎస్ భవిష్యత్తు, వైఎస్సార్‌సీపీతోనే ముడిపడి ఉందని పెదపాడు మండల యువజన విభాగం మాజీ అధ్యక్షుడు కిరణ్‌బాబు అన్నారు.

దళితులు వైఎస్సార్‌సీపీ వెంటే

పెదపాడు: దళితులు వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని ఆ సామాజిక వర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. పెదపాడు మండలంలోని కలపర్రులో మాదిగ సామాజికవర్గ నాయకులు ఏపూరు సర్పంచ్ చోడగిరి రామకృష్ణ, మాజీ మండల యూత్ అధ్యక్షుడు గూడవల్లి కిరణ్‌కుమార్, పార్టీ ఉపాధ్యక్షుడు ఆమదాల విజయరాజు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల యోబు, కలపాల దుర్గారావు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పాలనలో ప్రజల చెంతకే పథకాలు

- వైఎస్సార్‌సీపీకి ఘన విజయం అందించాలి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ కోటగిరి శ్రీధర్


పూళ్లలో ప్రచారరథంపై నుంచి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్


కోడూరుపాడు, అన్నేవారిగూడెం గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

భీమడోలు: రాష్ట్ర చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో గడప గడపకూ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌తో కలిసి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గురువారం కురెళ్లగూడెం, కోడూరుపాడు, దుద్దేపూడి, అన్నేవారిగూడెం, పూళ్ల, ఎంఎంపురం, సాయన్నపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోటెత్తిన జనసంద్రంతో ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్నికల ప్రచారం సాగింది. బైక్ ర్యాలీ, కార్ల ర్యాలీతో ఆ ప్రాంతాలు హోరెత్తాయి. ఎమ్మెల్యే అభ్యర్థి వాసుబాబు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార రథంపై నుంచి వాసుబాబు మాట్లాడుతూ ప్రజల దీవెనలు జగనన్నకు మెండుగా ఉన్నాయన్నారు. చంద్రబాబు, పవన్, బీజేపీ కూటమికి ప్రజలు తిమ్మతిరిగే తీర్పు నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఆర్‌బీకే చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, సర్పంచులు గుడివాడ నాగగౌతమి, మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావు, దాయం సుజాత, భలే రాంబాబు, పాము సునీత, ఎంపీటీసీలు పొల్నాటి శ్రీను, గంటా శ్రీనివాసరావు, గొండు చైతన్య, ఇంజేటి జూనియర్, సయ్యద్ ఆజామ్, అంబటి దేవి, విద్యావేత్త పుప్పాల గోవర్ధన రామానుజం, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు తుమ్మగుంట రంగ, నాయకులు సిద్ధాబత్తుల పరమేశ్వరరావు, రామిశెట్టి శ్రీను, నీలపాల గంగాధరరావు, దాసరి దశకుమార్, అన్నేపు రాంబాబు, పుప్పాల రామ్మోహనరావు, దాసం నాగభూషణం, బొల్లారపు పవన్, గుడివాడ సీతారామాంజనేయులు, జిల్లా సంయుక్త కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, డోకల శ్రీను పాల్గొన్నారు.


గణపవరం: సరిపల్లెలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఉంగుటూరు: నారాయణపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి

ఉంగుటూరు: ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి, అభివృద్ధికి పట్టం కట్టండి అంటూ వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని నారాయణపురంలో మండల కన్వీనర్ మరడా మంగారావు ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు. ఉంగుటూరు ఏఎంసీ చైర్మన్ మరడ రమావతి, ఉప సర్పంచ్ మరడ సాంబశివరావు, మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీనివాసరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పైడి అరుణ్ కుమార్, ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బి.నాగరాజు, ఎంపీటీసీ అరవిల్లి మహాలక్ష్మి, దానయ్య, ఉండ్రాజవరపు గీతారాణి, ఆర్‌బీకే చైర్మన్ బొబ్బిలి శ్రీను, మతకుమల్లి శ్రీధర్, వార్డు సభ్యులు పైడి వరప్రసాద్, లావేటి వీరాచార్య, సేపాని బాలు, సీనియర్ నాయకులు గోలి రామారావు, తాడిగడప వెంకటేశ్వరరావు, పెనుమాక విజయ్ కుమార్, ఉండ్రాజవరపు నరేష్, నార్కమిల్లి డేవిడ్, లావేటి శ్రీనివాస్, కొడమంచిలి బాబి, కొడమంచిలి మూర్తి రాజు, ఉండ్రాజవరపు నాని పాల్గొన్నారు.

వాసుబాబుకు మద్దతుగా ప్రచారం

గణపవరం: ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబుకు మద్దతుగా ఆయన సతీమణి ఆదివల్లి రమణి, కుమార్తెలు ప్రజ్ఞ, స్నిగ్ధలు గురువారం గణపవరం మండలం ఎ.గోపవరం, వల్లూరు, వాకపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఎ.గోపవరం సర్పంచ్ పాతంశెట్టి పద్మ, మాజీ సర్పంచ్ పాతంశెట్టి శ్రీను, వల్లూరు సొసైటీ అధ్యక్షుడు పుల్లేటి నాగరాజు, వాకపల్లి సర్పంచ్ ఆదిమూలం శ్రీనివాస్, వీరేశ్వరపురం సర్పంచ్ అడపా రవి పాల్గొన్నారు. మహిళా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థించారు. బువ్వనపల్లిలో వాసుబాబు సోదరి రాగాల సోమేశ్వరి, సరిపల్లెలో నాయకులు ప్రచారం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు దగ్గు నాగేంద్ర పాల్గొన్నారు. గణపవరం మండల పార్టీ బాధ్యుడు పుప్పాల చినబాబు, ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము గణపవరం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

ఉంగుటూరులో ఎన్నికల ప్రచారం

ఉంగుటూరు: ఉంగుటూరులో గురువారం ఎన్నికల ప్రచారాన్ని గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్సాహంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తోడల్లుడు సతీష్, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీలు పెనుగొండబాలకృష్ణ, సందక రాంబాబు, కాళ్ల శివాజీ, డి.లక్ష్మీనారాయణ, కాళ్ల అచ్చియ్య, బావనసూరిబాబు, లచ్చిరెడ్డి లచ్చయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం

భీమడోలు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని గుండుగొలను ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు అన్నారు. గుండుగొలనులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం చేసారు. సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, నాయకులు షేక్ జహీర్, వార్డు సభ్యుడు గొటికల మురళీ, నల్ల శంకర్,నల్ల శ్రీను పాల్గొన్నారు.

ఇచ్చిన మాట కంటే మిన్నగా పాలన అందించాం


వేగివాడలో భారీ గజమాలతో అబ్బయ్యచౌదరికి స్వాగతం


దెందులూరు: అక్కిరెడ్డిగూడెంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి ఆశీర్వాద ప్రార్థనలు


పెదవేగి : జగన్నాథపురంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న కొఠారు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బయ్యచౌదరి వెల్లడి
- హోరెత్తిన వైఎస్సార్‌సీపీ ప్రచారం


దెందులూరు: కొవ్వలిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వెంకటలక్ష్మి, శ్రీవల్లి


పెదపాడు: అప్పనవీడులో ప్రచారం నిర్వహిస్తున్న అప్పన ప్రసాద్ తదితరులు

పెదవేగి : ఇచ్చిన ప్రతి మాట కంటే మిన్నగా పాలన అందించామన్నది ప్రజలు గుర్తించాలని దెందులూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి కోరారు. గురువారం పెదవేగి మండలంలో ఉదయం నుంచి రాత్రి వరకు వీరంపాలెం, జగన్నాథపురం, ప్రకాష్‌నగర్, జానంపేట, వేగివాడ, చక్రాయగూడెం, సీతాపురం, ముండూరు, నాగన్నగూడెం, కొప్పులవారిగూడెం గ్రామాల్లో అబ్బయ్య చౌదరి ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో 179 జగనన్న కొఠారు కాలనీలు ఏర్పాటు చేశామని, 25 వేల మందికి ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇచ్చామని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.3,400 కోట్లతో అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేసినట్టు వివరించారు. ఎంపీపీ తాతా రమ్య, విజయరాయి సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పెదబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం గెలిపించండి

దెందులూరు: నియోజకవర్గ అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతునివ్వాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం అక్కిరెడ్డిగూడెంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి విజయం సాధించాలని స్థానిక పాస్టర్లు ఆశీర్వాద ప్రార్థనలు చేశారు. గ్రామంలో ద్విచక్ర వాహనాలపై రోడ్‌షో నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంత్ గంగరాజు, సర్పంచ్ చింతా వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, నాయకులు శ్రీనివాసరావు, బోయపాటి గణేష్, ఇరుకులపాటి సాంబశివరావు, అంబటి లక్ష్మణరావు, పెద్దిశెట్టి బసవయ్య, శ్రీధర్, రాజీవ్, కార్యకర్తలు ఉన్నారు. కొవ్వలిలో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, సర్పంచ్ ఇంటేటి మధులత, సొసైటీ అధ్యక్షుడు కొమ్మిన రాము, జిల్లా కార్యదర్శులు గొల్లా వీరాస్వామి, గొల్ల కిరణ్, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజులతో కలిసి ఎమ్మెల్యే సోదరిమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి ఇంటింటా ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. వీరంపాలెంలో దెందులూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు ఆధ్వర్యంలో నాయకులు సోమేశ్వరరావు, పోలయ్య, నాగభూషణం, చిన్నారులు ప్రచారం నిర్వహించారు.

ఓటమి భయంతో పథకాలను అడ్డుకుంటున్నారు

పెదపాడు : టీడీపీ నాయకులు ఓటమి భయంతో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరకుండా అడ్డుకుంటున్నారని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తెలిపారు. పెదపాడు మండలంలోని నాయుడుగూడెం, ఖాజీగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

